కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
గురువారం 15, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## వైద్య ఆరోగ్య వ్యవస్థలో
# సమూల మార్పులు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జూన్ 14-కెరటం న్యూస్:

నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అంటూ ఓ సినీ కవి రాసిన పాట నానుడిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైద్య ఆరోగ్య వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి, నేను వస్త బిడ్డో సర్కారు దవాఖానకు అని పాడుకునే రోజులు వచ్చాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రేడియోలజి ల్యాబ్, డయాలసిస్ సెంటర్, కీమోథెరపి కేంద్రాలను కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సమకూర్చిన న్యూట్రిషన్ కిట్స్ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఒకప్పుడు ఇదే హాస్పిటల్‌లో కనీసం సరిపడు వైద్యులు ఉండేవారు కాదని, స్వల్ప సంఖ్యలో నర్సులు, సిబ్బంది ఉండే వారని కానీ, నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఏ విభాగంకు ఆ విభాగంలో ప్రత్యేక వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది ఉన్నారని ఆయన తెలిపారు. ఒకప్పుడు 250 పడకలలోనే 500 మంది రోగులు, ఒక్కో బెడ్ కు ఇద్దరు పేషంట్స్ ఉండే వారని ఇవన్నీ తాను స్వయంగా చూడటం జరిగిందన్నారు. కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 570 బెడ్స్‌కు పెంచుకున్నమని, దీనికి తోడు ప్రత్యేక మాతా శిశు కేంద్రం, ట్రామా కేర్, క్రిటికల్ కేర్ యూనిట్, డయాలసిస్ ఇలా అనేక సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఆరోగ్య మహిళ పథకం మహిళలకు, కంటి వెలుగు పథకం ద్వారా కొన్ని లక్షల మందికి ఉచిత కంటి పరీక్షలు చేపట్టి లక్షల మందికి కంటి మిగతా 2లో..



## అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు
# సన్నద్ధమవ్వండి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కలెక్టర్లతో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత సమావేశంపై వీడియో కాన్ఫరెన్స్



ఖమ్మం, జూన్ 14-కెరటం న్యూస్:

రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలను పూర్తిచేసే అంశంపై జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత సమావేశంపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, దీనికోసం సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలని అన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటర్ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారు చేయాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో సర్వీస్ ఓటర్లు, తొలగించిన ఓటర్ల క్షేత్రస్థాయి ధ్రువీకరణ, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో మిగతా 2లో..

## ఓటర్ జాబితా వెరిఫికేషన్ జూన్ 22 లోగా
# పూర్తి చేయాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, జూన్ 14-కెరటం న్యూస్:

బూత్ లెవల్ అధికారులతో ఓటర్ జాబితా డోర్ టు డోర్ వెరిఫికేషన్ ప్రక్రియ 22 జూన్ లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ అన్నారు. ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, సిడిపిఓ లతో ఎలక్టో రోల్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ స మీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డోర్ టు డోర్ మిగతా 2లో..



## పీపుల్స్ మార్చ్ ముగింపు సభకు మహిళలు అధిక సంఖ్యలో
# తరలి రావాలి..

- ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సీఎల్పీ నేత మల్లు భట్టి వక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ ముగింపు సభకు జిల్లాలో మహిళలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పిలుపునిచ్చారు. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేలకొండపల్లి మండల మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి అద్యక్షతన నాలుగు మండలాల మహిళా అధ్యక్షురాలు కార్యవర్గ సమావేశం నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య పాల్గోని మాట్లాడుతూ యూత్ డిక్లరేషన్ 16 సంవత్సరాల నుంచి35 సంవత్సరాల వరకు రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ ఈ నెల 22 వరకు ఆన్లైన్ చేసుకోవాలని 23 వ తారీఖున ఆన్లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్విజ్ పోటీలో గెలుపొందిన నియోజకవర్గంలో మహిళకు స్కూటీ బహుకరణ, ఇందులో యువతను మిగతా 2లో..

## వైద్య ఆరోగ్య వ్యవస్థలో

# సమూల మార్పులు

(మొదటిపేజీ తరువాయి..)

అద్దాలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.166 కోట్ల నిధులను ఇప్పటికే కేటాయించగా, 100 ఎంబీబీఎస్ సీట్లతో ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభం కానున్నాయని, రూ.9 కోట్లతో కళాశాలకు కేటాయించిన పాత కలెక్టరేట్ భవనం ఆధునీకరణ, రూ.3.5 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని మంత్రి వివరించారు. ప్రతి పీహెచ్‌సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే వారికి 57 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తామని, ఈసీజీ, 2డీ ఈకో, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్, మెమెగ్రఫీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గతంలో వివిధ పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యులు ప్రయివేటు ల్యాబ్‌లకు పంపేవారని కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తున్న టీ డయాగ్నోస్టిక్ హబ్, రేడియోలజీ ల్యాబ్‌లను ప్రజలు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు అండగా ఉందని, ప్రజలు ప్రయివేటు ఆసుపత్రికి, ప్రయివేటు స్కానింగ్ సెంటర్లకు వెళ్లొద్దన్నారు. ఏ వైద్య పరీక్ష కావాలన్నా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేస్తారని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మన జిల్లా ఆసుపత్రిలోనే అన్ని ఏర్పాట్లు చేసిన దృష్ట్యా ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని ప్రజలను మంత్రి కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. గర్భిణుల్లో పోష్టికాహార లోపం, రక్తహీనత నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేయడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికే తొలి విడతలో పలు జిల్లాల్లో గర్భిణులకు అందజేయగా రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణులకు కిట్ల పంపిణీలో ఖమ్మం జిల్లాలో కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. కొవిడ్ వంటి విపత్కర సమయంలో ప్రైవేట్ దవాఖానలు మూతబడగా, రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నదన్నారు. ప్రజలకు ప్రైవేట్‌లో అందుబాటులో లేని అనేక సదుపాయాలను ప్రభుత్వ దవాఖానాల్లో కల్పిస్తూ వస్తోందని, ఇప్పటికే అన్ని జిల్లా ప్రధాన దవాఖానాల్లో టీ హబ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో నిరుపేదలు పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు అత్యంత ఖరీదైన వైద్యం పూర్తి ఉచితంగా అందుతోందని, పాలియేటివ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వైద్య సేవలు పొందుతున్నారన్నారు. దీనికి తోడు రేడియాలజీ హబ్ ఏర్పాటు చేయడంతో ఖరీదైన సిటీస్కాన్ , ఎక్స్‌రే సేవలు అందుబాటులోకి వచ్చాయని, మాతా శిశు ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుతో ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోందన్నారు. శస్త్ర చికిత్సల విభాగాలన్నింటినీ బలోపేతం చేయడం, పూర్తి స్థాయిలో వైద్యులను నియమించడంతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు ఇప్పుడు ప్రభుత్వ దవాఖానాల్లోనే జరుతున్నాయని, ఒక పక్క పీహెచ్‌సీ, యూహెచ్‌సీలు ఉండగానే ప్రభుత్వం పల్లె, బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిందన్నారు. మహిళలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని పంచాలనే లక్ష్యంతో మార్చి నెలలో ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రాల్లోని అన్ని దవాఖానాల్లో ప్రత్యేకంగా ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ఆత్యవసర వైద్య సేవల్లో ప్రాణవాయువును అందిస్తున్నమన్నారు. ఒకప్పుడు సర్కారు వైద్యమంటే భయాందోళనలో ఉన్న రోగులు ఇప్పుడు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేందుకు ఏమాత్రం సంకోచించకుండా పూర్తి విశ్వాసంతో వైద్యం కోసం వస్తున్నారని పేర్కొన్నారు. చివరి దశలో ఉన్న వృద్ధుల కోసం పాలియేటివ్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, పోషకాహార లోపంతో జన్మించిన నవజాత శిశువుల కోసం ప్రత్యేకంగా డెస్క్‌ను అందుబాటులోకి తెచ్చిందని, కరోనా వంటి విపత్కర సమయంలో 250 ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక విభాగంతో వైద్య సేవలు అందించామని గుర్తు చేశారు. అలాంటి సందర్భంలోనే ప్రత్యేకంగా సెంట్రల్ ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి, ప్రైవేట్ లారీ ట్యాంకర్ ద్వారా ప్రతి రోజూ 5టన్నుల ఆక్సీజన్ ను తెప్పించి దవాఖానాలోని ప్రతి బెడ్‌కు ఆక్సిజన్ పాయింట్ ఇచ్చి సేవలు అందించిడం జరిగిందని, ప్రతి విభాగంలో శస్త్ర చికిత్సలు నిర్వహించి రోగులను కంటికి రెప్పలా చూసుకుంటున్నామని పేర్కొన్నారు. కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బందికి శిరసువంచి కృతజ్ఞతలు తెలియజేశారు. కేటిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్-ఏ-స్మైల్ పేరున అత్యవసర అవసరం నిమిత్తం తన సొంత ఖర్చులతో అంబులెన్స్‌ను కేటాయించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఇంకా అనేక సేవలు ప్రజలకు అందిస్తామని స్పష్టం చేశారు. జూన్-14 ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రక్త దానం చేశారు.

కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు సమకూర్చి 57 రకాల వైద్య పరీక్షలు అందిస్తూ అన్ని రకాల వైద్య చికిత్సనందించడం జరుగుతుందన్నారు. క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి లక్షల రూపాయల ఖర్చయ్యే గుండెసంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం నుండే 100 సీట్లతో వైద్య కళాశాలను ప్రారంభించుకోనున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు 9 బస్తీ దవాఖానాలు, 161 పల్లె దవాఖానాల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో వంద రోజుల పాటు ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రేడియాలజీ ల్యాబ్, కీమోథెరపి కేంద్రాల ద్వారా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు అయిన బాలింతకు కెసిఆర్ కిట్ అందించే వారమని, గర్భం దాల్చిన మహిళ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భం దాల్చిన నాటి నుండే రెండు సార్లు న్యూట్రీషన్ కిట్స్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలో పని చేస్తున్న ఉత్తమ వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు బహుకరించి అభినందించారు. కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జొహరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మాలతీ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూరింటెండెంట్ డా. బి.వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, వైద్య అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### పీపుల్స్ మార్చ్ ముగింపు సభకు మహిళలు అధిక సంఖ్యలో

# తరలి రావాలి..

(మొదటిపేజీ తరువాయి..)

అత్యధిక సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని యువతకు పనికొచ్చే అనేక రకమైనటువంటి ప్రశ్నాపత్రాలు అందులో ఉంటాయని అవి యువతకు ఉపయోగపడతాయని తెలియజేశారు, ఈనెల చివరి వారంలో ఖమ్మం జిల్లాలో కి భట్టి విక్రమార్క పాదయాత్ర ప్రవేశ సమయం నుంచి భట్టి పాదయాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటూ అలుపెరుగని అవిశ్రాంత శ్రామికుడు బట్టి విక్రమార్క అడుగులు అడుగు వేస్తూ పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని కోరారు,మహిళల పై కేసులు పెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని,గాజులు వేసుకున్న మహిళలే బీఆర్ఎస్ ప్రభు త్వంని పడగొడతాయిని, బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఏం చేసిందని మహిళా ఉత్సవాలు జరుపుతుందిని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల కు ముందే గ్రామాల్లో అలజడి సృష్టిస్తున్నారు,అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదు,రేపు అధికారం మాకు వస్తుంది, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేముద్దుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యంపీటిసి దోసపాటీ కల్పన,జిల్లా మహిళా కార్యదర్శి ఏలూరి రజిని, బోయిన నాగరాణి, మామిడి సుభద్ర,8వ డివిజన్ అధ్యక్షురాలు పుష్ప, రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు సంధ్య, కూసుమంచి మండలం మహిళా అధ్యక్షురాలు బానోతు సుజాత, కొత్తా కరుణ,యం.సుజాత తదితరులు పాల్గొన్నారు.



---

### ఓటర్ జాబితా వెరిఫికేషన్ జూన్ 22 లోగా

# పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

వెరిఫికేషన్‌లో చనిపోయిన వారు ఓటరు జాబితాలో ఉంటే, తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. షిఫ్ట్ అయిన వారు ఉంటే ఫారం 7 సేకరించా లన్నారు. ఆయా ఇంట్లో వచ్చే అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండువారు, ఇప్పటికే 18 సంవత్సరాలు నిండి, ఓటు హక్కు పొందని వారు ఉంటే ఫారం 6 సేకరించాలన్నారు. మొబైల్ నెంబరు తప్పనిసరిగా సేకరించాలన్నారు. మార్పులకు ఫారం 8 సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా బూత్ లెవల్ అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో వున్న వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఉండేదని, ఇప్పుడు దివ్యా%శీ%గులు, 80 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి పోస్టల్ బ్యాలెట్ ఆప్షన్ ఇవ్వనున్నారని ఆయన అన్నారు. ఈ తరహా వారిని గుర్తించి, జాబితాలో మార్క్ చేయాలన్నారు. రోజుకు ఒక బూత్ లెవల్ అధికారి, కనీసం 30 నుండి 40 ఇండ్ల తనిఖీలు చేపడితేనే లక్ష్యం పూర్తవుతుందని, ఈ దిశగా కార్యాచరణ చేపట్టి, పరిశీలన పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఎస్డీసి దశరథం, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు

# సన్నద్ధమవ్వండి

(మొదటిపేజీ తరువాయి..)

ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, గత సాధారణ ఎన్నికల సమయంలో శాంతిభద్రత సమస్యలు వచ్చిన పోలింగ్ కేంద్రాలను, రాత్రి వరకు పోలింగ్ జరిగిన కేంద్రాలు క్రిటికల్ గుర్తించా లని సూచించారు. బూత్ స్థాయి అధికారులకి, వీఆర్వోలకు ఓటరు జాబితా రూపకల్పన ఏరో నేట్ 2.0, బిఎల్. ఓ .యాప్ పై అవగాహన కల్పించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కు జిల్లా స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాలు రూట్ మ్యాప్లతో కూడిన మ్యాపింగ్ సిద్ధం చేయాలని అన్నారు. ఈవీఎం, వివి ప్యాట్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను గుర్తించి వారికి తగిన శిక్షణ కార్యక్రమాలను ప్లాన్ చేసుకోవాలని ఆయన సూచించారు. గత ఎన్ని కల నుంచి ఇప్పటివరకు నూతనంగా నమోదు చేసిన ఓటర్ల వివరాలు, ఓటరు జాబితాలో వచ్చిన మార్పులు, తొలగించిన ఓటర్లను క్షేత్ర స్థాయిలో జరిపిన ధ్రువీకరణ ప్రక్రియ వాటిపై నివేదిక తయారు చేసి సమర్పించాలని, దివ్యాం గులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్ర మాలను వివరించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ ఉండాలని, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించాలని, అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నిక ల ఖర్చులను పర్యవేక్షించేలా యంత్రాంగాన్ని తయారు చేసుకోవా లని వారికి అవసరమైన శిక్షణ అందించాల న్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిజి పి అంజనీ కుమార్ మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ బందో బస్తు నిర్వహిం చేందుకు ప్రణాళిక రూపొందిం చుకోవాలని, పక్క ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు లేకుం డా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాం గం సిద్ధం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధు సూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రెయిని ఐపీఎస్ అవినాష్ కుమార్, ఆర్డీవోలు రవీంద్ర నాథ్, సూర్యనారాయణ, ఎస్డీసి దశరథం, ఎస్బి ఏసీపీ ప్రసన్న కుమార్, జిల్లా ఉపాధికల్ప నాధికారి శ్రీరామ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరిం టెండెంట్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.



# టీఎన్‌జీఓ కాలనీలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి వసతి కల్పించాలి

- ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కోరిన టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్ సాగర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఖమ్మం రూరల్ మండలం లోని టీఎన్జీవో కాలనిలో నివసిస్తున్న సౌకర్యార్థం రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి వసతి కల్పించాలని కోరుతూ పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ లు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ను అందజేశారు. రూ.68లక్షలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా కాలనిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల పక్షాన ఇచ్చిన విజ్ఞప్తి మేరకు రూ.68 లక్షల నిధులను ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మంజూరు చెనందుకుగాను ఈ సందర్భం గా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మిగిలి ఉన్న రెండు కాలనీలలో రోడ్లు,డ్రైన్ల సమస్యను పూర్తి చేసి త్రాగునీటి వసతిని కల్పించాల్సిందిగా ఎమ్మెల్యే కందాలను ను కోరారు. మరోదశలో వచ్చే నిధులతో పూర్తి స్థాయి పనులు పూర్తి చేయుటకునిధులుకేటాయిస్తానని ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి టీఎన్జీవో కాలనిలో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,టీఎన్జీవో యూనియన్ లీడర్ల కు తెలిపినట్లు అఫ్జల్ హసన్ పేర్కొన్నారు. అదేవిధంగా నేలకొండపల్లి,ఖమ్మం రూరల్, టీఎన్జీవో తాలూకా, యూనిట్ల భవన నిర్మాణాలకు నిధుల మంజూరును ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని ఉద్యోగుల పక్షాన అఫ్జల్ హసన్ కోరారు. తక్షణమే రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో శిథిలావస్థలో ఉన్న రూరల్ తాలూకా యూనిట్ కార్యాలయానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందాల ప్రకటించినట్లు అఫ్జల్ హసన్ తెలిపారు. అలాగే నేలకొండపల్లి లో కార్యాలయం నిర్మాణానికి స్థలంతో పాటు,నిధులను మంజూరు చేయుటకు జిల్లా కలెక్టర్ శ్రీ గౌతమ్ కు వ్రాతపూర్వకంగా లేఖ పంపించనున్నట్లు ఎమ్మెల్యే కందాల తెలిపినట్లు అఫ్జల్ హసన్ చెప్పారు. టీఎన్జీవో యూనియన్ అడిగిన వెంటనే టీఎన్జీవో కాలనిలో రోడ్లు,డ్రైన్లు,త్రాగునీటి సమస్య పరిష్కారం ఖమ్మం రూరల్,నేలకొండపల్లి తాలూకా యూనిట్ల బిల్డింగ్ నిర్మాణాలకు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినందుకు టీఎన్జీవో యూనియన్ పక్షాన అఫ్జల్ హసన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీర నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరిశ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్. ప్రసాద్ రావు,భాగం పవన్ ,మహిళా విభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, కార్యదర్శి స్వప్న ,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, నేలకొండపల్లి యూనిట్ కార్యదర్శి రవీందర్,ఉపాధ్యక్షులు రవి,జిల్లా నాయకులుపురుషోత్తం రెడ్డి,వై. శ్రీనివాస రావు ఫిరంగి శ్రీను ,జ్వాలా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలోనూ తెలంగాణ అగ్రగామి

- తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ హాస్పిటల్‌కు ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యం.
- సత్తుపల్లిలో ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు
- గర్భిణులకు కేసీఆర్ పౌష్టికాహార కిట్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, కెరటం న్యూస్



రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా వైద్యారోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి శాసనసభ్యులు వెంకట వీరయ్య సత్తుపల్లిలో నిర్మితమవుతున్న వంద పడకల ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, వైద్యవిధాన పరిషత్ హాస్పిటల్లో రోగులకు పండ్లను పంచారు. అనంతరం లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఆశా వర్కర్, ఏఎన్ఎం, స్టాఫ్‌నర్స్, టెక్నీషియన్ సహా ఉత్తమ డాక్టర్లను సన్మానించి, పురస్కారాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల, కేసీఆర్ పౌష్టికాహార కిట్‌ల, కెసిఆర్ కిట్ లను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వనప్పటికీ ఆరోగ్య తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరు చేశారన్నారు.



# కేసీఆర్ సంక్షేమ పాలనే మనకు శ్రీరామ రక్ష

- బీఆర్ఎస్ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలి
- మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్

వైరా, కెరటం న్యూస్



వైరా మండలంలో బుధవారం వైరం మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పర్యటించారు .ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటించిన మదన్ లాల్‌కు ప్రజలు అడుగడుగున స్వాగతం పలికారు. గొల్లపూడి గ్రామంలో మేడూరి రామారావు ఇంటి వద్ద జరిగిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న మదన్ లాల్ అక్కడ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా మూడో సారీ చూసేందుకు ప్రతి ఒక్కరూ పార్టీ ని బలోపేతం చేయాలన్నారు .అనంతరం అప్పగుర్తి గ్రామంలో జరిగిన గుమ్మ కృష్ణయ్య రాధమ్మ దంపతుల కుమార్తె కొడుకు రక్షిత కార్తీక్ ల పంచుకట్టు ఓణీల వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం గుమ్మ వీరప్ప ఇంటికి వెళ్లి వారిని మర్యాదపరంగా కలిశారు. రెబ్బవరం గ్రామం వచ్చిన భాణోత్ మదన్ లాల్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలను ఉద్దేశించి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నారని దేశంలోని పలు రాష్ట్రాలు కేసీఆర్ సంక్షేమ పాలన వైపు చూస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పెద్ద ఎత్తున ప్రభుత్వం నిర్వహిస్తున్నారని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ప్రతి ఒక్కరికి అండగా ఉండడం తో పాటు అభివృద్ధి నీ ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ రైతుబంధు ,రైతు బీమా ద,ళిత బంధు పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగమే అభివృద్ధి ధ్యేయంగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని ,ప్రాజెక్టుల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయని పెద్ద ఎత్తున రైతులు బోర్లు వేసుకుని పంటలు పండిస్తున్నారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పంట లు పుష్కలంగా పండుతున్నాయని ఆయన తెలిపారు ,ఎన్నో సంక్షేమ పథకాలు అందించి అండగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి మరల ముఖ్యమంత్రి అయ్యి బాధ్యతలు చేపట్టేందుకు ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తు ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని వివాహ వేడుకలు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. రెబ్బవరంలో దాసరి మహేష్ పరామర్శించారు, కార్యక్రమంలో మేడూరి రామారావు, మాదినేని దుర్గాప్రసాద్ ,కిలారి కిరణకుమార్,రెబ్బవరం ఉప సర్పంచ్ గుత్తా క్రిష్ణా తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు బేడీలు సిగ్గుచేటు

- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండో సారి అన్నదాతకు బేడీలు వేయడం సిగ్గు చేటని కేసీఆర్ నిజం నిరంకుశత్వానికి అద్దం పడుతుందని పిసిసి సభ్యులు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మండి పడ్డారు. రాయగిరి రింగ్ రోడ్డు భూనిర్వాసితులు తమకు న్యాయం చేయాలని శాంతి యుతంగా ధర్నా చేస్తున్న వారిని పోలీస్ లు అక్రమంగా అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసి రైతు చేతులకు బేడీలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీస్ లకు బేడీలు ఎలా వాడాలో ఎవరికి వేయాలో తెలియడం లేదని అన్నారు. ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన ఘటన మరువక ముందే భువనగిరి జిల్లాలో రైతు చేతులకు సంకెళ్ళు ఘటన పునరావృత్తం అయిందని అన్నారు. భువనగిరి తుర్కపల్లి రాయగిరి ఒక ఎకరం రెండు ఎకరాలు ఉన్న దళిత గిరిజన రైతులు భూములు బలవంతంగా గుంజుకోవడంతో వారు శాంతియుతంగా ధర్నాలు చేపట్టారని వారి సమస్యలను పరిష్కరించకుండా బేడీలతో అణచివేయాలని చూడడం రాక్షస పాలనకు నిదర్శనం అని అన్నారు. రైతులపై, వ్యవసాయ రంగంపై కేసీఆర్ కు చిన్న చూపు ఉందని అందుకే మొన్న ఖమ్మంలో ఇప్పుడు భువనగిరిలో రైతు చేతులకు సంకెళ్ళు వేయించారని అన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వానికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూములు ఉన్నా దళిత రైతు భూములు లాక్కోవడం ఏంటని ప్రశ్నించారు.





## పుస్తక పుస్తక పఠనం ద్వారా సానుకూల దృక్పథం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం పుస్తక మహోత్సవం వేదికగా నిర్వహిస్తున్న సాహిత్య కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాకు చెందిన మహిళా కవయిత్రులు, రచయితలు వారికి నచ్చిన పుస్తకంతో వారి జీవితంలో అనుభవాలు-పుస్తకంతో నా ప్రయాణం సదస్సు జరిగింది. ప్రముఖ అడ్వకేట్ సంధ్యా రాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పుస్తక పఠనం ద్వారా సానుకూల దృక్పథం ఏర్పడిందని, పుస్తకాన్ని ఆలోచనలు, అభిరుచులు బట్టి చదువుతాం. బినా దేవి , కొడవటిగంటి కుటుంబరావు, ఓల్గాల పుస్తకాలు ఎంతో ప్రభావితం చేశాయని, బీకాం చదివే సమయంలో పరిక్షా సమయంలో కూడా సాహిత్య పుస్తకాలు చదవాలనే కోరిక బలంగా ఉండేది. ఈ తరంలో పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గింది. పిల్లలకు తల్లితండ్రులు పుస్తక పఠనాన్ని అలవర్చాలని తెలిపారు. రంగనాయకమ్మ పుస్తకాన్ని దాచుకుని, ఇంట్లో వారి కంట్లో పడకుండా చదివాను. ఫెమినిజం అంటే ఆత్మగౌరవంతో జీవించడం అని పుస్తకం ద్వారా తెలిసింది. ప్రశ్నించడం అలవడుతుంది. వడ్డెర చండీదాస్ నవలలు ఇష్టంమని తెలిపారు. ప్రముఖ రచయిత్రి, కవయిత్రి సునంద పురిమళ్ళ మాట్లాడుతూ పుస్తకంతో ఒకసారి ప్రయాణం చేసి చూస్తే ప్రతి ఒక్కరికీ స్వానుభవంలో దాని విలువ తెలుస్తుందని, నా జీవితంలో పుస్తకం ప్రభావం చాలా ఉందన్నారు. చలం రచించిన బిడ్డల పెంపకం చదివి మా పిల్లల్ని శాస్త్రీయ దృక్పథంతో పెంచానని. రంగనాయకమ్మ స్వీట్ హోం పుస్తకం గురించి అలాగే పుస్తకాలు చదవడం వల్లనే ఈరోజు ఓ పాఠ్యపుస్తకాల రచయితగా ఎదిగానని తెలిపారు. కార్యక్రమంలో తోట సుభాషిణి, తాళ్ళూరి రాధ, మామిళ్ళపల్లి లక్ష్మిశ్రీ పాల్గొన్నారు.

## ఎంవీ.పాలెంను మండల కేంద్రంగా గుర్తించాలి

- కందాళకు వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం సుమారు లక్ష ఓట్లతో పెద్ద మండలంగా ఉన్నదని ఖమ్మం రూరల్ మండలాన్ని రెండుగా విభజించి ఎం.వెంకటయపాలెం ను మరో మండల కేంద్రంగా చేయాలని సిపిఎం నాయకులు బుధవారం ఎం.వెంకటాయపాలెం గ్రామ పర్యటనకు వచ్చిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ మాట్లాడుతూ జనాభా,విస్తీర్ణం ప్రాతిపదికన ఖమ్మం రూరల్ మండలం పెద్ద మండలంగా ఉన్నదని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలన్నా కార్యాలయాలు చాలా దూరంగా ఉన్నాయని,పనుల కోసం వెళ్లిన ప్రజలకు అధికారుల పని ఒత్తిడి వలన ఎక్కువ రోజులు సమయం పడుతుందని మండలాన్ని రెండుగా విభజించి పరిపాలనను సులభంగా చేయాలని కందళాను కోరారు.ఎం.వెంకటయపాలెం గ్రామంలో 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పెంకుటిల్లు శిధిలా వ్యవస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,గృహ లక్ష్మీ పథకం కింద అర్హులైన పేదలకు ఇళ్ళు కేటాయించాలని కోరారు.దళిత స్మశాన వాటిక రాళ్లతో నిండి ఉందని దాన్ని అభివృద్ధి చేసి ఫెన్సింగ్ చేయాలని ఎమ్మెల్యే ను కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కందళా త్వరలోనే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు వడ్లమూడి నాగేశ్వరరావు,సిపిఎం శాఖ కార్యదర్శి ఏపూరి వరకుమార్,కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ,సిపిఎం నాయకులు వడ్లమూడి మల్లయ్య, గుర్రం వెంకన్న,ఏపూరి నాగేశ్వరరావు, మునిగంటి యాదగిరి,జక్కంపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఖబర్దార్

- అక్రమ కేసులు సహించం
- భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని పోలీసులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూసుమంచి మండలం ముత్యాల గూడెంలో అధికార పార్టీ నేతలు కావాలనే అల్లర్లు సృష్టించి పార్టీల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే దీనిని అదుపు చేయకుండా ఇంకా ప్రోత్సాహిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని బండి పడ్డారు. లా అండ్ ఆర్డర్‌ను కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీ చెప్పు చేతల్లో ఉండడం రాజ్యాంగ విరుద్ధమని అధికారం అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులు జాగ్రతగా ఉండాలని హెచ్చరించారు. కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామంలో గౌడ సామాజిక వర్గానికి సంబంధించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉండడంతో గౌడ కులస్తులు అందరూ కలిసి గుడిని పునర్నిర్మానం చేసుకుందామని నిర్ణయించుకున్నారు. కుల పెద్దలు, గ్రామ సర్పంచ్ కలిసి గుడి నిర్మాణానికి సిద్ధం కాగా వారిలో 20 కుటుంబాలకు చెందిన వారు ఒక వర్గంగా ఏర్పడి మేము వేరే గుడి కట్టుకుంటామని గుడి నిర్మాణాలు చేపట్టారు. ఇదిలా ఉండగా 11వ తారీఖున సర్పంచ్ నాయకత్వంలో గౌడ కులస్తులు దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట చేసుకొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.దానికి పోటీగా మరొక వర్గం వారు నిర్మాణం పూర్తి కానప్పటికీ వారు కూడా అదే తేదీలో ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఈ విషయాలను ఎప్పటికప్పుడు సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లి ప్రశాంత వాతావరణంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలని పోలీసుల వారిని కోరినట్లు తెలిపారు. రెండు విగ్రహాలు ఒకేసారి ఊరేగింపు రావడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుని దురదృష్టకర సంఘటన జరిగిందని తెలిపారు. దీనికి కాంగ్రెస్ కార్యకర్తలకు ఎటువంటి సంబంధం లేకపోయినా కావాలనే అధికార పార్టీ నాయకులు మాటలు విని పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేశారని తెలిపారు. ఏసీపి అత్యుత్సాహం ప్రదర్శించి కాంగ్రెస్ నాయకుల ఇంటి పైకి వెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. అసలైన దోసులను వదిలిపెట్టి కాంగ్రెస్ నాయకులను వేధించడం సరైంది కాదని ఇప్పటికైనా పోలీసులు దీనిపై పూర్తి విచారణ చేపట్టి కారకులను శిక్షించాలని అన్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమని అధికార పార్టీ నేతల చేతుల్లో కీలు బొమ్మలా మరారారని అన్నారు. ముత్యాల గూడెం లో జరిగిన సంఘటనకు బీఆర్ఎస్ నేతలే ప్రధాన సుత్రదారులని వారిని పక్కన పెట్టీ కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదన్నారు.నియోజక వర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని,భవిష్యత్ లో భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,పుచ్చకాయల వీరబద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా %ాజ% సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,మాజి కౌన్సిలర్ పాలకూర్తి నాగేశ్వరావు లు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు వీరస్వామి మృతి

- నివాళులర్పించిన తమ్మినేని పలువురు నాయకులు

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు లింగంపల్లి వీరస్వామి(70) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. లింగంపల్లి మృతదేహంపై సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడారు.లింగంపల్లి వీరస్వామి తన జీవితాంతం ఎర్రజెండా నీడిలోనే బ్రతికారని తెలిపారు.పార్టీపై ఎనలేని ప్రేమను చూపించిన వ్యక్తి లింగంపల్లి అన్నారు.లింగంపల్లి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతునికి భార్య చిన్న సైదమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు మల్లేశ్వరరావు గత సంవత్సరం సాగర్ కాల్వలో పడి మృతి చెందాడు.వీరస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు,సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్,ఆంధ్ర బ్యాంక్ టేకులపల్లి సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి,తెల్దారు పల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, పొన్నెకంటి సంగయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.మోహన్ రావు,దోనోజు లక్ష్మయ్య,సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు,తమ్మినేని కోటేశ్వరరావు,రంజాన్,యల్లంపల్లి నాగయ్య, జక్కంపూడి కృష్ణ, యర్రా నర్సింహారావు, రజక సంఘం నాయకులు సత్తెనపల్లి శ్రీను,నెల్లుట్ల వెంకన్న,దొనకొండ ముత్తయ్య, సిరికొండ అప్పారావు, సైదులు, మహిళ సంఘం నాయకురాళ్ళు తమ్మినేని కమలమ్మ తదితరులున్నారు.





## రైల్వే ఉద్యోగులకు అవగాహన కలిగించిన సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ ఏకే గుప్త

**మధిర, జూన్14 (కెరటం న్యూస్):**

సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ అజయ్ కుమార్ గుప్తా బుధవారం మధిర రైల్వే స్టేషన్ ను సందర్శించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ రైల్వే సిబ్బంది అవగాహన కలిగి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, సౌత్ సెంట్రల్ రైల్వే అభివృద్ధికి ప్రతి ఒక ఉద్యోగి కృషి చేయాలని, పట్టాలు దాటే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి రైల్వే ఫుట్ పాత్ పై పట్టాలు దాటే విధంగా, సిగ్నల్స్ ను ప్రతి ఒక్కరు ఫాలో అవుతూ ఒరిస్సా తరహా రైల్వే ప్రమాదాల వారించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని ఏకే గుప్త తెలియజేశారు. రైల్వే ఉద్యోగస్తులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయవలసిందిగా వారి కోరారు. రైల్వే పనులు జరుగుతున్నందున కొన్ని రైళ్లు మధుర టేషన్ నందు హాల్టింగ్ లేవని త్వరలోనే హాల్టింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు వారి ఈ సందర్భంగా తెలియజేశారు.

## నియోజకవర్గస్థాయి వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం

# విజయవంతం..

■ ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర,జూన్14 ( కెరటం న్యూస్ )

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మధిర నియోజకవర్గ స్థాయి వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని డాక్టర్ సుబ్బారావు అధ్యక్షతన బుధవారం స్థానిక పివిఆర్ గార్డెన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతిని ధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైద్యరంగం తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అత్యంత శరవేగంగా అభివృద్ధి చెందిందని జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ, కార్డియాలజీ విభా గాలు, డయాలసిస్ సెంటర్లు, మాతా శిశు హాస్పి టల్, జిల్లా కేంద్రాలలో అన్ని రకాల స్కానింగ్లు టెస్టు లు, కరోనా లాంటి మహమ్మారి విపత్తులో రాష్ట్రాన్ని కాపాడు కోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రజలకు కంటి పరీక్షలు చేయిం చి సంబంధిత అద్దాలను అందించిన మహనీయుడు కెసిఆర్ అని ,మదిర నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థ స్థితిలో ఉండడంతో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ది అని, ఇలాంటి ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండాలని అన్నారు. అనంతరం వైద్య రంగంలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి మెమెంటో అందజేసి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి గర్భిణీ స్త్రీలకు విటమిన్స్ పోషకాహారాలు గల న్యూట్రిషన్ కిట్లను అందజే శారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంబటి రమాదేవి, తాసిల్దార్ జి కృష్ణ , ఎంపీడీవో ఎస్.కె సాలార్ సాహెబ్, సిడిపిఓ శారదా శాంతి, మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లతా జయాకర్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మధిర ఎంఎంపీ మెండె%శీ% లలిత, ఎర్రుపాలెం ఎంపీపీ దేవరకొండ శిరీష, బోనకల్ ఎంపిపి కె సౌభాగ్య, రైతు సమన్వయ సమితి కన్వీనర్ చావా వేణు,ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎర్రంశెట్టి అప్పారావు, ధారావత్ మాధవి, ఇక్బాల్, మేడికొండ కళ్యాణి కిరణ్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ మండల అధ్యక్షులు కనుమూరు వెంకటేశ్వ రరావు రావూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు, నియోజకవర్గంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, జి ఎన్ ఎమ్ లు, ఆశాలు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటారు.. సంరక్షణేది?

■ పంచాయతీ నిధులేగా మాకేం పట్టిందిలే అని బాధ్యత లేనట్లు వ్యవహరిస్తున్న కొన్ని గ్రామపంచాయతీలు కార్యదర్శులు

మధిర,జూన్14(కెరటం న్యూస్)

మధిర నియోజకవర్గం లోని అన్ని గ్రామ పంచాయతీలకు ఒక ట్రాక్టర్ దానికి ఒక ట్యాంకర్ కానీ ఉపయోగం మాత్రం ఏమీ లేదు.గ్రామ అవసరాల నిమిత్తం ట్రాక్టరులను పలు కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ పారిశుధ్యం, మొక్కలకు నీరు అందించడం, తాగునీటి సమస్య ఏర్పడినప్పుడు ట్యాంకర్ల ద్వారా మంచినీటి ఎద్దడిని నివారించే పనులు గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శులు గ్రామస్థాయిలో నిర్వహించాలి. వృక్షో రక్షిత రక్షితః పర్యావరణ సంతుల్యానికి మానవ మానవుడికి వృక్షాల ప్రాధాన్యత ఎంత ఉంది దీనికోసం తెలంగాణ ప్రభుత్వం హరితహారం, పల్లె ప్రగతి వంటి పలు కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో గ్రామ పరిధిలో అనేక మొక్కలు నటించింది . నాటిన మొక్క లను రక్షించే బాధ్యత ఆయా గ్రామ పంచాయతీలకు అప్పజెప్పింది కానీ ప్రస్తుతం గ్రామ పంచాయతీల పనితీరు కనీసం నాటిన మొక్కలకు నీరందించలేని దినస్థితిలో ఉన్నాయి. కొన్ని గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు కమిషన్ వచ్చే పనులు మాత్రమే నిర్వహిస్తున్నారు వీటి కోసమని అవసరమైతే పంచాయతీ ట్రాక్టర్ ను సైతంఉపయోగించుకుంటున్నారు కానీ ...గ్రామ పంచాయతీ పరిధిలోని నాటిన మొక్కలకు బాధ్యతగా నీటినందించాల్సిన సర్పంచులు, కార్యదర్శులు వేసవికాలంలో మొక్కలకు నీళ్లు అందించకపోవడంతో ఎండిపోతున్నాయి. ఉన్నతాధికారులు మాత్రం తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో మునిగితేలుతున్నారు. గ్రామస్థాయిలో పరిరక్షించవలసిన ఎంపీడీవో, ఈవో ఆర్ డి పర్యవేక్షించే లేకపోవడం వల్ల నీటిని అందించక పలు గ్రామాలలో మొక్కలు వేసవి తాపం తో ఎండిపోతున్నాయి. పలు గ్రామాల్లో ఇప్పటికే లోపించిన పారిశుద్ధ్యం. సిసి రోడ్లు మాత్రమే నిర్మించారు కానీ మరుగు నీరు పోయే పరిస్థితులు లేకపోవడంతో పలు గ్రామాలు దుర్గంధ భరితంగా ఉన్నాయి. కనీసం పారిశుద్ధ్యంలో భాగమైన బ్లీచింగ్ పౌడర్ ను కూడా చెల్లించలేని పరిస్థితుల్లో కొన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో.. గ్రామాల అభివృద్ధి అంటే సిసి రోడ్ల నిర్మాణం మాత్రమే చేపడితే సరిపోదని దానితో పాటుగా సైడ్ డ్రైనేజీలు, పారిశుద్ధ్యం మొదలైన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలని నియోజకవర్గంలోని పలు గ్రామాలు ప్రజల కోరుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ పరిధిలోని నాటిన మొక్కలు నీరు లేకుండా ఎండిపోతున్న పరిస్థితిని గమనించాలని అలానే పారిశుధ్యం కార్యక్రమాలు నిర్వహించని పలు గ్రామపంచాయతీల పనితీరుపై ఎంపీడీవో చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ సంధ్య మోటార్స్ హీరో షోరూం నందు హీరో ఫ్యాషన్ ప్లస్ గ్రాండ్ రీ లాంచింగ్

మధిర,జూన్ 14 (కెరటం న్యూస్)

శ్రీ సంధ్య మోటార్స్ హీరో షోరూం మధిరలో కస్టమర్లు ఎంతగానో మెచ్చిన హీరో ఫ్యాషన్ ప్లస్ వెహికల్ ను మధిర ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లోల్ల శ్రీనివాస్ చే చే గురువారం ప్రారంభించారు. ప్యాషన్ ప్లస్ అత్యంత ప్రజాదరణ పొంది కస్టమర్లకు బాగా ఇష్టమైన వెహికల్ కావడం వలన హీరో మోటో కార్ప్ ప్యాషన్ ప్లస్ వెహికల్ ను రీ లాంచ్ చేయడం జరిగింది కావున ప్యాషన్ ప్లస్ వెహికల్ స్థానిక హీరో షోరూం శ్రీ సంధ్య మోటార్స్ లో అందుబాటులో ఉంటాయని సంస్థ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ తో పాటు ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ కస్టమర్లు మరియు మధిర మెకానిక్ యూనియన్ శ్రీ సంధ్య మోటార్స్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఓపెన్ కేటగిరి 460 ర్యాంకుతో న్యూవిజన్ విజయ విహారం

నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల ఆలిండియా స్థాయి ఓపెన్ కేటగిరిలో 460వ ర్యాంకు సాధించి, నీట్–23 ఫలితాలలో తిరుగులేని ఆధిక్యాన్ని కైవసం చేసుకున్నట్లు న్యూవిజన్ విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీ సి.హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. వైద్యవిద్యలో ప్రవేశార్థం ఎన్.టి.ఏ. వారు ఆలిండియాస్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఓపెన్ కేటగిరితో పాటు వివిధ కేటగిరిలలో జాతీయస్థాయి 96, 144, 188, 339, 1555, 1583, 1859, 2025, 2154, 2410 వంటి టాప్ ర్యాంకులతో జిల్లాస్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలో బెస్ట్ ర్యాంకులు సాధించిన కళాశాలగా నిల్చిందని తెలిపారు. బుధవారం విడుదలైన నీట్ ఫలితాలలో ఓపెన్ కేటగిరిలో బొంకూరి ధనుష్ 460 జాతీయస్థాయి ర్యాంకును పొందాడని, వివిధ కేటగిరిలలో బి. ధనుష్ – 96వ ర్యాంకు, డి. జతిన్ – 144వ ర్యాంకు, బి. షర్మిల – 188వ ర్యాంకు, బి. శ్రీలేఖ – 339వ ర్యాంకు, బి. బాలరాజు – 1555వ ర్యాంకు, టి. లిఖిత – 1583వ ర్యాంకు, బి. అంకిత శ్రీ – 1859వ ర్యాంకు, బి. నిత్య – 2025వ ర్యాంకు, ఎమ్. సుష్మశ్రీ – 2154వ ర్యాంకులతో జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిం చగా 720 మార్కులకుగాను 695, 654, 653, 615, 602, 591, 584, 582 వంటి టాప్ మార్కులతో జిల్లా టాపర్‌గా నిలవడమే కాకుండా హైద రాబాద్ మినహా ఇతర ఏ జిల్లాలో సాధించని ఉత్తమర్యాంకులు, మార్కులు సాధించిందని తెలిపారు. తమ కళాశాల నుండి 114 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరుకాగా వివిధ కేటగిరిలో ఐదువేలలోపు – 14 ర్యాంకులు, పదివే లలోపు – 22 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. కళాశాల ప్రారంభించిన నాటినుండి నీట్, ఐ.ఐ.టి. జే.ఈ.ఈ. మెయిన్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో తమకళాశాల సామాన్య విద్యార్థులతో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన తల్లిదండ్రులను, కృషిచేసిన అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందిం చారు. కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీ సి.హెచ్.జి.కె. ప్రసాద్, డైరెక్టర్ శ్రీ సి.హెచ్. గోపిచంద్, అకాడమిక్ డైరక్టర్ శ్రీ సి.హెచ్. కార్తీక్, ప్రిన్సిపల్ బ్రహ్మచారి, శ్రీనివాస రావు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాజులదేవరపాడు పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

ఎర్రుపాలెం, జూన్ 14 (కెరటం న్యూస్)

మండల పరిధిలోని రాజులదేవరపాడు పాఠశాలలో హెచ్ ఎమ్ దుద్దుకూరు లింగయ్య ఆధ్వర్యంలో బడిబాటలో భాగంగా ఒకటి వ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఉప్పతల వెంకటనారాయణ,ఉప సర్పంచ్ దుద్దుకూరు సుజాత,మామునూరు మాజీ సర్పంచ్ బండారు నరసింహారావు,దుద్దుకూరు తిరుపతిరావు, ఉపాధ్యా యులు దివ్వెల వెంకట శ్రీనివాసరావు, నాగమణి గారు,అంగన్వాడీ టీచర్స్ నాగమణి,విజయలక్ష్మి, మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు లక్కిరెడ్డి భవాని,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

